




# విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 11-08-2023 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 266 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## రాష్ట్ర భవిష్యత్‌కు
# దశ దిశ నిర్దేశకులు యువతే



- విశాఖను వైకాపా విముక్త ప్రాంతంగా చేద్దాం
- విశాఖ నాకు ధైర్యాన్ని ఇచ్చింది.. రుణం తీర్చుకోలేనిది
- అధికారంలోకి వస్తే అన్ని కులాలకు సమాన ప్రాతినిధ్యం
- వాలంటరీ వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదు.. జగన్ మీతో తప్పు చేస్తున్నాడు
- వైసీపీ కార్యాలయంగా మారిన ఆంధ్ర యూనివర్సిటీ
- ఉత్తరాంధ్రను డంపింగ్ యార్డ్ గా మార్చేసిన వైకాపా నేతలు
- సీఎం కావాలని నేను అనుకుంటే సరిపోదు.. మీరు అనుకోవాలి

విశాఖపట్నం / జగదాంబ **(విజయభాను న్యూస్) :** కాలానికి ఏ ఒక్కరూ అతీతులు కారని, మనం చేసే ప్రతి పని కాలం వెలకడుతుందని, రాష్ట్ర భవిష్యత్తుకు దశ దిశ నిర్దేశకులు యువతేనని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వారాహి యాత్ర మూడో విడతలో భాగంగా విశాఖలోని జగదాంబ సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో జనసేనాని మాట్లాడుతూ "వైసీపీని ఆంధ్రా నుంచి తన్ని తరిమేయాలి.. అది విశాఖ నుంచే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్‌కి వైసీపీ గూండాలకు భయపడొద్దు. జగన్‌కి మేం బానిసలం కాదు.. మేము నీకెందుకు భయపడతాం. నేను ప్రాణాలకు తెగించి రాజకీయాల్లోకి వచ్చా. పొట్టి శ్రీరాములను గుర్తు పెట్టుకోవడం లేదు.. రాష్ట్రమంతా దోచుకున్నవారి వైఎస్ విగ్రహాలు ఉన్నాయి. సీఎం కావాలని నేను అనుకుంటే సరిపోదు.. మీరు అనుకోవాలి." అని అభిమానులకు, కార్యకర్తలకు జనసేనాని పిలుపునిచ్చారు.

"2019 ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయొద్దని చెవిలో ఇల్లు కట్టుకుని చెప్పాను వినలేదు. నేను ఎన్నికల్లో ఓడిపోయినా.. తర్వాత విశాఖ నాకు జీవం పోసింది. విశాఖ రుణం తీర్చుకోలేనిది. జగన్ అన్ని అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు. తెలంగాణ రావడానికి జగన్ ఒక కారకుడు. రుషికొండను తవ్వేసారు.. అలలు రాకుండా కాపాడుతాయి. ఎర్రమట్టి దిబ్బలు నాశనం చేశారు. మీకు ధైర్యం కావాలంటే పవన్, జనసేన వైపు చూడండి. రాష్ట్రంలో 30 వేలపైగా మహిళలు మిస్సింగ్ ఆయారు. కేంద్ర నివేదికలు ఆధారంగానే నేను చెప్పాను. ఏపీ గంజాయికి అడ్డాగా మారింది. హత్య చేసి శవాన్ని ఎమ్మెల్సీ డోర్ డెలివరీ చేశారు. ఎంపీ కుటుంబ సభ్యుల్ని ఒక రౌడీ కిడ్నాప్ చేశారు.. కానీ ఏమీ చేయలేక పోయారు. కరెంట్, పెట్రోల్ చార్జీలు పెంచారు. చెత్త మీద పన్ను వేశారు. ఎంత సేపు మూడు పెళ్లిళ్లు చేసుకున్నానని

తరువాయి 2లో..



విశాఖ విమానాశ్రయంలో జనసేననికి ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు, అభిమానులు

# తక్కువ వడ్డీకే రుణాలు అందించాలి



తాడేపల్లి, (విజయభాను న్యూస్) : సహకారశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం సహకారశాఖపై సీఎం జగన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్, సహకారశాఖ మంత్రి గోవర్ధన్‌రెడ్డి, సీఎస్ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి, వ్యవసాయం, సహకారశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఆర్థికశాఖ కార్యదర్శి కెవీవీ సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.

సహకారశాఖ సమీక్షలో సీఎం జగన్ ఏపీ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలంటే రైతులు, మహిళల ఆర్థిక స్థితిగతులు బలంగా ఉండాలి వ్యవసాయ కార్యకలాపాలకు, మహిళల స్వయం ఉపాధి కార్యక్రమాలకు తక్కువ వడ్డీకే రుణాలు అందించాలి తద్వారా వారిని చేయిపట్టుకుని నడిపించగలుగుతాం ఈ లక్ష్యసాధనలో ఆప్కాబ్, జిల్లాకేంద్ర సహకార బ్యాంకులు, పీఏసీఎస్‌లు, ఆర్బీకేలు భాగస్వామ్యం కావాలి అందుకే వీటి నెట్‌వర్క్‌ను కూడా విస్తృతం చేయాల్సిన అవసరం ఉంది ఆర్బీకేల రూపంలో ప్రతి గ్రామంలో కూడా ఆప్కాబ్‌కు, జిల్లాకేంద్ర బ్యాంకులకు శాఖలు ఉన్నట్టే మరే ఇతర బ్యాంకుకు లేని అవకాశం సహకార బ్యాంకులకు మాత్రమే ఉంది వీటి ద్వారా కార్యకలాపాలను మరింత ముమ్మరం చేయాలి ఈ లక్ష్యం దిశగా పీఏసీఎస్(ప్యాక్స్), డీసీసీబీ, డీసీఎంఎస్, ఆప్కాబ్‌లు వాటి కార్యకలాపాలు పెంచాలి ఆప్కాబ్‌లో గతంలో చూడని పురోగతి కనిపిస్తోంది. ఆప్కాబ్ మన బ్యాంకు.. దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను, రైతు భరోసా కేంద్రాలను ఒకదానితో ఒకటి అనుసంధానం చేశాం ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోకి 3 నుంచి 4 ఆర్బీకేలను తీసుకు వచ్చాం క్రెడిట్ మరియు నాన్ క్రెడిట్ సేవలు పీఏసీఎలు ఆర్బీకేల ద్వారా అందిస్తున్నాయి రుణాలకు సంబంధించి దరఖాస్తులు ఆర్బీకేల ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు స్వీకరిస్తున్నాయి.

## రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచ్‌లు అప్పులు

### రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

ఒంగోలు: ఆర్థిక సంఘం నిధులను మళ్లించి పంచాయతీరాజ్ వ్యవస్థను వైకాపా ప్రభుత్వం నాశనం చేస్తోందని భాజపా ఆరోపించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపట్టింది. దీనిలో భాగంగా ప్రకాశం జిల్లా ఒంగోలులో నిర్వహించిన ధర్నాకు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ఇతర నేతలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచ్‌లు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేస్తున్నారని చెప్పారు. అప్పులు తీర్చలేక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రావడం దారుణమన్నారు. బిల్లులు చెల్లించకపోవడంతో గ్రామాల్లో పనులు చేపట్టిన చిన్న చిన్న కాంట్రాక్టర్లు సైతం ప్రాణాలు తీసుకుంటున్నారని.. ఈ పాపం సీఎం జగన్ ప్రభుత్వానిదేనని విమర్శించారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలపై మాట్లాడే జగన్.. ఏనాడైనా సర్పంచ్‌ల సమస్యలపై మాట్లాడారా? అని పురందేశ్వరి నిలదీశారు. సర్పంచ్‌ల వ్యవస్థను ఆయన అవమానపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సైకో పాలనకు చరమగీతం పాడాలి

### టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు



పాలకొండ/వీరఘట్టం : రాష్ట్రంలో సైకో పాలన జరుగుతుందని, అందరూ కలిసి చరమగీతం పాడాలని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం పార్వతీపురం మీదుగా ప్రజాభేరి యాత్రలో భాగంగా వస్తుండగా కార్గిల్ పాయింట్ వద్ద కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆయన వాహనం దగ్గరకు వెళ్లి జై సిఎం అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆయన అక్కడ ఉన్న వారినుద్దేశించి వారు మాట్లాడుతూ సిఎం పదవి తనకు

తరువాయి 2లో..

## రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

### ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కమిషనర్ (సిసిఎల్ఎ) సిద్ధార్ద్ జైన్

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** రీసర్వే ప్రక్రియ ప్రభుత్వ నిర్ధేశిత సమయంలోగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని సిసిఎల్ఎ సిద్ధార్ద్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లాలో జరుగుతున్న రీసర్వే ప్రగతి గూర్చి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఎ సిద్ధార్ద్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువు అనగా ఆగస్టు 2023 నెలాఖరులోగా రీసర్వే పనులు పూర్తి చేయాలన్నారు. వివిధ కార్యకలాపాల సమయంలో రీసర్వే సిబ్బంది ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలు, సాఫ్ట్వేర్ సమస్యలు మరియు ఇతర సమస్యల గురించి చర్చించారు. ఫైనల్ ROR అయిన గ్రామాల్లో 100% స్టోన్ ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. భూ హక్కు పత్రాలు ముద్రణ కోసం మోడ్యూల్ లో ఉన్న క్లరికల్ కరక్షన్స్ అన్ని క్లియర్ చేయాలన్నారు. జిల్లా కలెక్టరు

తరువాయి 2లో..




# నా భూమి - నా దేశం...నేల తల్లికి వందనం



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నా భూమి - నాదేశం....వీరులకు వందనం కార్యక్రమాన్ని పెందుర్తి మండలం, సౌభాగ్య రాయపురం పంచాయతీలో, ఎంపీపీ మధుపాడ నాగమణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం పెందుర్తి మండలం సౌభాగ్య రాయపురంలో నా భూమి- నా దేశం, నేలతల్లికి వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ మధుపాడ నాగమణి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆద్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులు నాయకులు చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమే చేతులు మీదుగా పర్యావరణ రక్షణ లో బాగంగా మొక్కలు నాటి శిలా ఫలకాలు ఆవిష్కరణ చేసి మట్టి సేకరణ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తి ని పెంపొందించడానికి వారిని ఉత్తేజ పరచడానికి నా మట్టి - నా దేశం, నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం పేరిట అజాద్ కి అమృత్ మహోత్సవ్ బాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది తెలిపారు.

ఈ కార్యక్రమం ఈనెల 9 నుంచి 15 వరుకూ గ్రామ పంచాయతీలు, మండల ప్రదాన కార్యాలయాలు, పట్టణ ప్రాంతాల్లోనూ నిర్వహిస్తారని, దీని ముఖ్య ఉద్దేశం ఆయా గ్రామాల్లో దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, రక్షణ రంగం, కేంద్ర సాయుధ దళాలు, పోలీస్ శాఖల్లో పని చేసి పదవీ విరమణ చేసిన వారిని లేదా ప్రాణాలు అర్పించిన వారి కుటుంబ సభ్యులను గ్రామాల్లో గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సత్కరించి, ఆ త్యాగ మూర్తుల పేరిట శిలాఫలకాలు ఏర్పాటు చేసి దీపా అలంకరణ చేసి వారి త్యాగాలను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందన్నారు.

ఆగస్టు 15 వ తేదీన వారితో జాతీయ జెండాను ఎగురవేయడం చేసి జాతీయ గీతాలాపన చేసి, శిలాఫలకాలు వద్ద ఉన్న మట్టిని కలశాల్లోకి సేకరించి మండలం కేంద్రానికి తర్వాత జిల్లా కేంద్రానికి పంపి మండలానికి ఒక యువకుడు ని ఎంపిక చేసి ఆ కలశాలను దేశ రాజధాని ఢిల్లీ కి పంపించడం తో పాటు దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి నేటికి 76 సం పూర్తి అయిన సందర్భంగా దీర్ఘకాలం ఉండే 76 మెక్కలును అణువైన చోట నాటడం జరుగుతుందన్నారు. అంతేకాక అంత చక్కటి కార్యక్రమంలో బాగస్థులైన వారికి దృవపత్రాలు కూడా అందజేయడం జరుగుతుంది అని ప్రతీ ఒక్కరు దీనిలో బాగస్థులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వసంత , మండలం సర్పంచ్ లు యంపిటిసి లు నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 19 నుండి అంతర్జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెట్స్ పోటీలు

### – క్రీడాకారులకు ట్రాక్ షూట్ కిట్లు పంపిణీ



గాజువాక(విజయభానున్యూస్): పాతకర్నవానిపాలెం బీజేపి పార్టీ కార్యాలయంలో క్రీడాకారులకు ట్రాక్ షూట్లను గురువారం బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ ఆగస్టు నెల 19 నుండి 21 వరకు శ్రీలంకలో అంతర్జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెట్స్ పోటీలు జరగనున్నాయని అన్నారు. ఆ పోటీలకు గాజువాక నుండి ఏడుగురు వెళ్లుతున్నారని తెలిపారు. పోటీలలో విజయం సాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ మాస్టర్ అథ్లెట్స్ సంఘం ప్రతినిధులు మంగా.వరప్రసాద్ ,రామారావు,బీజేపి నాయకులు గూటూరు శంకరరావు, కిలాని ముసలయ్య రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి గడప గడపకు మన ప్రభుత్వం



గాజువాక( విజయభాను న్యూస్) : సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు.

గురువారం దువ్వాడ సెక్టార్ -2 సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణ పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. స్థానిక వైసిపి నాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు మాత్రలు




రాజాం (విజయభాను న్యూస్) : రాజాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద గురువారం నులిపురుగల నివారణదినోత్సవంలో బాగంగా ఆల్బెండోజోల్ మాత్రలు పంపిణీచేశారు. నులిపురుగులు నివారణకు మాత్రలు చిన్నారులకు తప్పనిసరిగా వేయాలని మున్సిపల్ కమిషినర్ డీటీవీ కృష్ణారావు సూచించారు. అన్ని పాఠశాలల్లో వీటిని పంపిణీచేస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అనూష, పాఠశాల హెచ్ఎం పాండ్రంకి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ ఎల్ ఎస్ గోడౌన్ పరిశీలించిన ఫుడ్ కమిషన్ మెంబర్లు



రాజాం (విజయభాను న్యూస్) : పట్టణంలో వస్త్రపురికాలనీ సమీపంలో ప్రభుత్వ ఎమ్ఎల్ఎస్ గోడౌన్ ను రాష్ట్ర ఫుడ్ కమిషిన్ మెంబర్లు జి.దేవి, ఇ.లక్ష్మణరెడ్డిలు గురువారం పరిశీలించారు. ఆకస్మికంగా గోడౌన్ కు చేరుకుని స్టాక్ పై ఆరాతీశారు. గోడౌన్ ఇన్ చార్జ్ అనంతరావు వద్ద వివరాలు సేకరించారు. రేషన్ డిపోలకు ఇచ్చే బియ్యం బస్తాలు సరిగ్గా ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ డాక్టర్ కనకదుర్గ, డీటీ సాయికామేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షతో కదిలిన యంత్రాంగం



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం : రాజాంమున్సిపాలిటీ పరిధిలోని పొనుగుటి వలస గ్రామంలో ఏర్పాటు చేసిన సచివాలయ భవనం అద్దె భవనంలో ప్రజలకు దూరంగా ఉందని, తక్షణమే ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనంలోకి మార్చాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తూ గురువారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రాజకీయాలకు అతీతంగా చేపట్టిన ఈ దీక్షలో రెడ్డి శ్రీనివాసరావు, ఇనుముల సత్యన్నారాయణ, శాసపు మోహనరావు, మీసాల కురిమినాయుడు, గార సింహాద్రి, పారిశర్ల అప్పలనాయుడు తదితరులు ఉన్నారు. వీరికి గ్రామ పెద్దలు శాసపు రమేష్ కుమార్, రెడ్డి మహేష్ తో పాటు శాసపు జగదీష్, గోకవలస హరి, శాసపు మోహన్, తమ్మినోలు శ్రీనులతో పాటు మహిళలు, ఇతరత్రా పెద్దలు తదితరులు మద్దతు పలికారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు దీక్షా స్తలి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేసారు. వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ కృష్ణారావు, మేనేజర్ గోవిందరావు లు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని గమనించి, వెంటనే గ్రామంలో ఉన్న ప్రభుత్వ భవనానికి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం దీక్షాపరులు వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి, సోమవారం నుంచి ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనంలోనే సచివాలయం అధికారులు కూర్చొని, ప్రజలకు సేవలు అందిస్తారని హామీ ఇస్తూ, దీక్షను విరమింపజేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు

## రాష్ట్ర భవిష్యత్‌కు దశ దిశ నిర్దేశకులు యువతే

అంటారు. వలంటీర్లు మీద నాకు ద్వేషం లేదు. మీ చేత జగన్ తప్పులు చేయిస్తున్నారు. ప్రజల డేటా హైదరాబాద్ వెళ్లి పోతుంది. మీకు రూ.5 వేలు ఇస్తున్నారు. కానీ నేను ఇంకో రూ. 5 వేలు ఇవ్వాలని అనుకునేవాడిని. వలంటీర్లు చేస్తుంది చట్టవిరుద్ధం. కొంత మంది వలంటీర్లు అక్రమాలకు, మోసాలకు పాల్పడ్డారు. జగన్‌తో చాలా డేంజర్.. అందరూ గ్రహించాలి. జగన్.. అన్నా, అక్కా అని పిలిపించుకున్న అధికారులంతా జైల్లో ఉన్నారు. మహిళలు లేకుండా నేల లేదు.. రాజ్యాంగం లేదు. దయ చేసి జగన్ ట్రాప్‌లో అధికారులు పడవద్దు." అని పవన్ కోరారు.

**ఆంధ్రా యూనివర్సిటీ వైసీపీ కార్యాలయం..**

"ఆంధ్రా యూనివర్సిటీ వైసీపీ కార్యాలయంగా మార్చేశారు. ఏయూ 76వ స్థానానికి పడిపోయింది. ఏయూని జగన్ భ్రష్టు పట్టించారు. జనసేన రాగానే ప్రక్షాళన చేస్తాం. జగన్.. కేంద్రంతో నీకు ఒక ఆట ఆడిస్తాను. అమిత్ షా.. విశాఖ సంఘవిద్రోహ శక్తుల అడ్డాగా మారిందని చెప్పారు. అమ్మఒడి.. అమ్మఒడి అంటూ మోసం చేశారు. 3 లక్షల విద్యార్థులు డ్రాప్ అవుట్ అయ్యారు. విశాఖలో ప్రభుత్వ కార్యాలయాలు, భూములు తాకట్టు పెట్టారు. అభివృద్ధి చేయకుండా అప్పులు చేస్తున్నారు. జగన్ నాయకుడు కాదు ఒక వ్యాపారి. అన్నింటిలో వాటాలు కొట్టేయడం అలవాటుగా మారింది. జగన్‌కి డబ్బు పిచ్చి పట్టింది.. దోపిడి చేసిన వారు బాగుపడరు. జగన్ మీద కన్ను వేయకపోతే ముక్క మిగలదు. 2024 ఎన్నికల్లో జగన్‌కి మళ్లీ అవకాశం ఇవ్వవద్దు. ఒకవేళ మళ్లీ జగన్‌కి అధికారం ఇస్తే ఆంధ్రానీ ఎవరూ కాపాడలేరు. మద్యపాన నిషేధం అని చెప్పి డబ్బులు జగన్ సంపాదిస్తున్నారు. మొబైల్ బెల్ట్ షాపులు ఉన్నాయి. జగన్‌కి పాలించమని అధికారం ఇస్తే పీడీస్తున్నారు. అన్ని ఒక సామాజిక వర్గానికే ఇస్తున్నారు.. జనసేన అలా చేయదు. జనసేన అధికారంలోకి వేస్తే అన్ని కులాలకు సమాన ప్రాతినిధ్యం ఇస్తాను. జగన్ ఒక దొంగ.. నా మీద కేసు వేసుకున్నా ఫర్వాలేదు. గ్రామ స్వరాజ్యం అంటే వలంటీర్లతో నింపడం కాదు.. పంచాయితీ నిధులు మళ్లించారు. ఈ నిధులతో వలంటీర్లు జీతాలు ఇస్తున్నారు. కేంద్రంతో మాట్లాడి సర్పంచ్‌లకు న్యాయం చేస్తాను. సర్పంచ్‌లకు అండగా ఉంటాను. అవినీతి పరుడైన జగన్.. ఏసీబీని ఎలా కంట్రోల్ చేస్తారు. ఉత్తరాంధ్రను డంపింగ్ యార్డ్‌గా చేశారు. రుషికొండలో కాదు. పరవాడ పరిశ్రమ మధ్య ఇల్లు కట్టుకో. ప్రజలు జగన్‌కి ఎదురు తిరగడం మానేస్తే నష్టపోతారు. జనసేన అధికారంలోకి వేస్తే భూ స్కాం బయటకు తీస్తాం.. దోచుకున్న వాటిని కక్కిస్తాం. మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే ఇంటికి మామిడి తోరణాలు కాదు.. జిల్లేడు తోరణాలు కట్టుకోవాలి. జగన్‌కి మళ్లీ అధికారంలోకి రానివ్వకూడదు. ఓట్లు మాత్రం చీలనివ్వను." అని పవన్ స్పష్టం చేశారు.

**ఉదయం బటన్ నొక్కి.. సాయంత్రం సారాతో లాగేస్తున్నారు**

"నాలో భయాన్ని పోగొట్టి గుండె ధైర్యాన్ని ఇచ్చింది విశాఖనే. ఉత్తరాంధ్ర సంస్కృతి నాకు అన్ని నేర్పింది. సీఎం జగన్ ఉదయం పథకం కింద డబ్బులు ఇచ్చి.. రాత్రి మద్యం ద్వారా డబ్బులు తీసుకుంటారు. ప్రశాంత విశాఖ... ఇప్పుడు వైసీపీ గూండా, రియల్ ఎస్టేట్ వారి చేతుల్లోకి వెళ్లిపోయింది. గూండాలను అణిచివేసే ప్రభుత్వాన్ని నేను తీసుకు వస్తాను. ఎవరో వచ్చి ఇష్టానుసారం పాలిస్తామంటే చొక్కాలు పట్టుకుని నిలదీస్తాం. చూడటానికి పలుచగా ఉంటా.. నా ఒళ్లు మందం. గద్దర్ చెప్పిన మాటలు ఇప్పటికీ నాకు గుర్తు ఉన్నాయి.. కాలం ఎంతో విలువైంది." అని పవన్ చెప్పుకొచ్చారు.

**వీరప్పన్ వాడినట్లుగా.. జగన్ కూడా వలంటీర్లను అలా వాడుతున్నారు**

"నేను ఎప్పటి నుంచో విశాఖలో ఇల్లు తీసుకోవాలని అనుకుంటున్నాను. అవసరం అయితే విశాఖలో ఇల్లు తీసుకుంటాను. పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తాను. నాకు ఫోన్ కొడితే గంటలో మంగళగిరి నుంచి విశాఖకు వస్తాను. జగన్‌ని కిల్లర్ వీరప్పన్‌తో పోల్చిన పవన్ కళ్యాణ్. అడవుల్లో గిరిజనులను వీరప్పన్ వాడుకున్నట్లు వలంటీర్లను జగన్ వాడుకుంటున్నారు.. ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అరాచకం ఆగాలంటే.. అభివృద్ధి కావాలంటే జగన్ పోవాలి. మనం అభివృద్ధి కావాలంటే జనసేన రావాలి." అంటూ చివరిలో హలో ఏపీ... బై బై వైసీపీ అంటూ పవన్ కళ్యాణ్ ప్రసంగం ముగించారు.

## సైకో పాలనకు చరమగీతం పాడాలి

కొత్తేమికాదని, రాష్ట్రం బాగుపడాలంటే జగన్మోహన్‌రెడ్డిని అందరూ వ్యతిరేకించాలన్నారు. పాలకొండ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, మరలా తాము అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

పక్క రాష్ట్రం నుంచి మద్యం సరఫరా అవుతుందని, వాటికి సంబంధించి డబ్బులు ఏమవుతున్నాయని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా రోడ్డుషో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి సైకో పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. టిడిపికి అందరూ అండగా నిలవాలని, రాబోయే రోజుల్లో టిడిపికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకటరావు, పాలకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ, మండల అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, సీనియర్ నాయకులు పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, పొన్నాడ నాగేశ్వరరావు, గొర్లె హరిబాబు, పట్టణ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పారిచర్ల వెంకటరమణ, మండల యువత అధ్యక్షులు మాచర్ల అనీల్, బల్లా హరిబాబు, తూముల రమేష్, చింతా ఉమామహేశ్వరరావు, పి.మహేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ ఫైనల్ ఆర్.ఒ.ఆర్. పూర్తయిన గ్రామాలలో స్టోన్ ఫ్లాంటేషను పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో నిర్ణీత షెడ్యూలు ప్రకారం రీసర్వే పూర్తిచేయుటకు చర్యలు తీసుకుంటున్నామని, ఫైనల్ ఆర్.ఒ.ఆర్., స్టోన్ ఫ్లాంటేషను, ఇ-కెవైసీ సకాలంలో పూర్తిచేస్తామని, ప్రభుత్వ భూములు, రోడ్లు గుర్తించి హద్దులు నిర్ణయిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.యస్. విశ్వనాధన్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు, ఆర్డీఓ లు బాస్కర్ రెడ్డి, హుస్సేన్ సాహెబ్, సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ సూర్యరావు పాల్గొన్నారు.

## సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం 51 రోజులకు రూ.2.28 కోట్లు



అన్నవరం.... కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు ను గురువారం నిర్వహించారు.గడచిన 51 రోజులకు గాను సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం రూ.2,28,40,146/-(రెండు కోట్ల,ఇరవై ఎనిమిది లక్షల,నలభై వేల,నూట నలభై ఆరు రూపాయలు) రాగా బంగారం 181 గ్రాములు,వెండి 1 కేజీ 290 గ్రాములు లభ్యం కాగా విదేశీ కరెన్సీ యుయస్ఏ1525 డాలర్లతో పాటు మరికొంత విదేశీ కరెన్సీ లభ్యమయ్యాయి.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ ఆజాద్,ఏసి రమేష్ బాబు,పిఆర్వో కృష్ణారావు మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు,అర్చకులు,నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ ప్రాంతంలో ఫిష్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు కు వినతి



ద్వారకానగర్ (విజయభాను న్యూస్): ఆరిలోవ ప్రాంతంలో ఫిష్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు విషయమై గురువారం జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ ని జీవీఎంసీ కార్యాలయంలో మాజీ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్, విశాఖ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు కోలాగురువులు, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ స్థానిక మత్స్యకార నాయకలు కలిశారు.

ఆరిలోవ ప్రాంతంలో ఫిష్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని జీవీఎంసీ కమిషనర్ కు విన్నవించారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఫిష్ మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని తెలియజేశారు.

## వక్ఫ్ బోర్డు అభివృద్ధి కి జిల్లా కమిటీలు చేయూత నివ్వాలి

### – ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డ్ ప్రత్యేక అధికారిని షెక్ షిరీన్ బేగం



అమరావతి (విజయభాను న్యూస్) : వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు జిల్లాల కమిటీలు చేయూత నివ్వాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారిణి షేక్ షిరీన్ బేగం ఐపిఎస్ పిలుపునిచ్చారు . గురువారం విజయవాడ పాతబస్తిలోని షాజహూర్ ముసాఫిర్ ఖానా లో జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుల , అధికారుల సంయుక్త అవగాహన సమవేశంలో అమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు . ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు సిఈఓ అబ్దుల్ ఖాదిర్ అధ్యక్షత వహించారు . షెక్ షిరీన్ బేగం మాట్లడుతూ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు విధి నిర్వహణలో సహకారం కోసం జిల్లాల వారీగా ఎడ్వైజరి కమిటీల ఎర్పాటు చెసిందన్నారు . స్టేట్ వక్ఫ్ బోర్డు అయా జిల్లాల్లో అధ్యక్ష , ప్రధాకార్యదర్శి లతో పాటు కార్యవర్గాన్ని ప్రకటించిందన్నారు . వీరు వారి జిల్లాలలో స్థానికంగ ఉన్న వక్ఫ్ అదికారులతో కలిసి వక్ఫ్ ఆస్తుల పరిశీలన , పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా అంశాలల్లో తగిన సలహాలు సూచనలు ఇస్తే పరిశీలించడం జరుగుతుందన్నారు . వీరు జిల్లాలకు వక్ఫ్ కమిటి అధ్యక్షులు మత్రమే నని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అని చెప్పరాదని,వారికి ఆర్థరైజ్ చేసిన డిజిగ్నేషన్స్ ని మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు . జిల్లా కేంద్రాల్లో కార్యలయాలు ఎర్పాటు , ప్రొటొకాల్ విషయల గురించి ప్రభుత్వానికి రాస్తామని పెర్కొన్నారు . ప్రభుత్వం నుంచి గౌరవ వెతనాల కోసం ప్రభుత్వనికి అభ్యర్ధనను పంపుతామన్నారు . వక్ఫ్ అధికారులతో కలిసి పరస్పరం తగిన సమచారం , గౌరవం ఇస్తూ కమిటి పనిచేయాలని , వక్ఫ్ బోర్డు సర్వతోముఖాభివృద్ధికి సహకరం అందించాలని షిరీన్ బేగం కోరారు . వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షులు కమిటి లో వున్న వారి నందరిని కలుపుకుని ప్రతి కార్యక్రమ నిర్వహణ చేయలని సూచించారు .

ఈ కార్యక్రమంలో రాష్ట్రములోని అనేక జిల్లాల వక్ఫ్ బోర్డు కమిటి అధ్యక్షులు , వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు . బోర్డు కమిటి అధ్యక్షులు అడిగిన అనేక విషయాలను విని ప్రత్యేక అదికారి షిరీన్ వారి సందేహాలను నివృత్తి చేశారు . వక్ఫ్ ప్రొటక్షన్ యాక్టు , పనిచేయాల్సిన విధి విధానాలపట్ల పూర్తి అవగాహన కల్పించారు . సమవేశంలో పాల్గొన్న అధ్యక్షులు అవగహన సమవేశం అనంతరం సంతోషాన్ని వ్యక్తం చేశారు . చాలా విషయాలను అవగాహన కల్పించిన ప్రత్యేక అధికారిణి షిరీన్ బేగం , సిఈఓ అబ్దుల్ ఖాదిర్ , సిబ్బందికి కృత్ణతలు తెలిపారు .

## సీఎం జగన్మోహన్ రెడ్డి విద్య , వైద్యానికి అధిక ప్రాధాన్యత



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : సీఎం జగన్మోహన్ రెడ్డి విద్య , వైద్యానికి అధిక ప్రాధా న్యత ఇస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎంపీపీ కోన సంధ్య బుజ్జి , కో జడ్పిటిసి నర్మాల కుమార్ అన్నారు . గురువారం జాతీయ నులు పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు నులిపురుగులు మాత్రలు (ఆల్బండ జోల్ 400ఎంజ) మింగించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు . అనంతరం పిహెచ్ సి వైద్యాధికారిణి బి అలేఖ్య మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంగా ఉండేందుకు నులిపురుగులు మాత్రలు తప్పకుండా వేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు , సామాజిక ఆరోగ్య అధికారి వేణుగోపాల్ , కేజీబీవీ ఉపాధ్యాయిని సునీత , ఆరోగ్య సహాయకులు లండా అప్పలకొండ , ఏ ఎన్ ఎం రమణమ్మ , ఆశా కార్యకర్త దేముడమ్మ , విద్యార్థినిలు పాల్గొన్నారు .

## బోధనలో వినూత్న మార్పులు

### వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు



పరవాడ :– రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో అమలు చేస్తున్న సంస్కరణల ఫలితంగా బోధనా విధానంలో వినూత్న మార్పులు చోటు చేసుకోవడం శుభ పరనామమని పరవాడ వైస్ ఎంపీపీ బుస అప్పల రాజు అన్నారు. మండలంలోని వాడ చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పది ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని, విద్యార్థులు సద్వినియోగ పరచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పందిరి కనకేశ్వరరావు, ఇంచార్జీ విక్టోరియా ఫ్రాన్సిస్, ఎంపీటీసీ గెడ్డం పుష్ప చంద్రరావు, సర్పంచ్ శివలంక లక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ బురద రాజు, కమిటీ చైర్మన్ పెదపాటి పద్మావతి వైస్ సర్పంచ్ శ్రీనివాస రావు, తాతాజీ, ఉపాధ్యాయులు బుద్ధ రమేష్ బాబు, సంపతిరావు కూర్మరావు, బీ. అన్నాజి రావు రోనంకి నిర్మల, తదితరులు పాల్గొన్నారు. తరువాత విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు..

## మేయర్ కమిషనర్ ల దృష్టికి వార్డు సమస్యలు



గాజువాక(విజయభాను న్యూస్) : జీవీఎంసీ 65 వ వార్డులోని కొన్నేళ్లుగా పట్టి పీడిస్తోన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి,జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ లకు వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు గురువారం వినతిపత్రాలు అందజేశారు. ఆయా సమస్యలపై ఇరువురు తోను సుమారు గంటన్నర సేపు చర్చించారు. తొమ్మిది పనులకు సంబంధించి అంచనాలు రూపొందించి వాటికి టెండర్లు పిలవాలని కోరారు. కొండవాలు ప్రాంతాలతో ముడిపడి ఉన్న వార్డులో అపరిష్కృత సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని వివరించారు. రిటైనింగ్ వాల్స్,వీధి రోడ్లు,కాలువలు,కల్వర్టుల నిర్మాణం,గెడ్డల ఆధునీకరణ,భానోజీ కోలనీ స్కూల్ మరియు సామాజిక భవనం దుస్థితి,పార్కులు,వీధి దీపాలు,కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి సమస్యలను వివరించారు. పనుల వేగవంతానికి కృషి చేస్తామని మేయర్,కమిషనర్ లు తెలియజేసినట్లు కార్పొరేటర్ తెలిపారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా!

### - జగన్ రెడ్డి హిట్లర్ల వేదిస్తున్నారు - టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగు తున్నటువంటి దాడులపై స్పందిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కి జెడ్ ప్లస్ కేటగిరిలో కేంద్ర బలగాలతో రక్షణ ఉన్నప్పటికీ ఆయన ప్రాణానికి నష్టం వాటిల్లే విధంగా రాష్ట్రం ప్రభుత్వం వ్యవహరిస్తుందని పాశర్ల ప్రసాద్ ఆరోపించారు. అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అనే ప్రశ్న తలెత్తుతుందని అన్నారు. జగన్ రెడ్డి హిట్లర్ కన్నా ఎక్కువగా వేధిస్తున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి పర్యటనకు వస్తే ప్రతిపక్ష పార్టీల నాయకుల్ని ఇంటి వద్ద అరెస్టు చేసిభయపెడుతున్నారని, అదే పద్ధతి చంద్రబాబునాయుడు వచ్చినప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఒక్క వైసీపీ మాత్రమే ఉండాలనుకుంటే రాజ్యాంగాన్ని సవరించి ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేయండన్నారు. మీరు అలంబిస్తున్న పద్ధతిని గతంలో అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఇలా వ్యవహరిస్తే మీరు అసలు కనిపించేవారా అని అన్నారు. కేంద్రమంత్రి అమిత్ షా రాష్ట్రంలో జరుగుతున్నటువంటి దాడులు తక్షణమే అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మహా ధర్నాకు భాజపా నేతలు



గాజువాక(విజయభాను న్యూస్) : ఏపీ ప్రభుత్వ విధానాలు,పంచాయతీ నిధుల దుర్వినియోగంపై భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఇచ్చిన పిలుపు మేరకు విశాఖలో చేపట్టిన మహా ధర్నాకు గాజువాక ప్రాంతం నుంచి భారీగా తరలివెళ్లారు. పాత కర్నవానిపాలెం బీజేపీ కార్యాలయం వద్ద నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ వ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా పంచాయతీల అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలతో సర్పంచ్ లు,పాలక సభ్యుల భవితవ్యం అగమ్యగోచరంగా మారిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం సాయం చేస్తున్నా ఇక్కడి వైసీపీ ప్రభుత్వం ఆ నిధులను స్వప్రయోజనాల కోసం వాడుకుంటుందని విమర్శించారు. మహా ధర్నాకు 500 మంది తరలి వెళ్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గూటూరు శంకరరావు,శశిధరన్ పిళ్ళై,పేర్ల అప్పారావు,జీలకర్ర భువనేశ్వరి, నాగేశ్వరరావు ,ముసలయ్య , తాతారావు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం




భీమునిపట్నం : విజయభాను న్యూస్ : స్థానిక మున్సిపల్ హై స్కూల్ లో గురువారం తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క విద్యా ప్రగతిని గూర్చి తల్లిదండ్రులకు తెలియజేశారు. అలాగే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ అల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలు వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం మాట్లాడుతూ కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం రక్తహీనత వల్ల పిల్లలు నీరసంగా ఉంటారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పైడిరాజు, ఆశ వర్కర్ మంగ వేణి, మీనా కుమారి పాఠశాల ఉపాధ్యాయులు నయీమ్, సుజాత కుమారి, అల్లాడ శ్రీనివాసరావు, వెంకట్రావు, అల్తి రామకృష్ణ, కేటీవి లక్ష్మి, రవికుమార్. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో మహా శక్తి కార్యక్రమం




భీమునిపట్నం : విజయభాను న్యూస్ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మంగా తీసుకున్న మహా శక్తి కార్యక్రమం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు ఆదేశాలతో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి ఆధ్వర్యంలో బి. తాళ్ల వలస గ్రామంలో మరియు బొత్సపేట గ్రామంలో తూర్పు కాపు కులస్థులతో మొత్తం350 గృహాలు తెలుగు దేశం పార్టీ మేనిఫెస్టో లో స్త్రీలకు కేటాయించిన మహా శక్తి కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రంలో తెలుగు దేశం మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

## తపాలా కార్యాలయలలో జాతీయ జెండాలు..

### ప్రతి తపాలా కార్యాలయంలో జాతీయ జెండా 25 రూపాయలు మాత్రమే..



అనంతగిరి–విజయభాను న్యూస్ : మండలంలో గరుగుబిల్లి,గుమ్మకోట పంచాయతీలో స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని హర్ గర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో అన్ని తపాలా కార్యాలయాలలో జాతీయ జెండాలను అందుబాటులో ఉంచామని గజపతినగరం పోస్టల్ ఇన్స్పెక్టర్ కె.సాయి కిషోర్ తెలిపారు,జాతీయ జెండాను 25 రూపాయలుకు విక్రయిస్తున్నారని,కావలసినవారు తమ సమీప పోస్ట్ ఆఫీసు గరుగుబిల్లి,గుమ్మకోటలో కొనుగోలు చేసుకోవలసినది గా గుమ్మకోట, గరుగుబిల్లి, బి.పి.ఎం తిరుపతి రావు తెలపడం జరిగింది

# విజయభాను సంపాదకీయం

## అమెజాన్ పరిరక్షణ

వాతావరణ సంక్షోభం తీవ్రంగా ముంచుకొస్తున్న తరుణంలో అమెజాన్ అడవుల పరిరక్షణ కోసం దక్షిణ అమెరికా దేశాలు ఒక ఒప్పందానికి రావడం ఆహ్వానించదగిన పరిణామం. బ్రెజిల్‌లోని బెలెమ్ నగరంలో సమావేశమైన ఈ దేశాల నేతలు అమెజాన్ పరిరక్షణ కోసం ఒక కూటమిగా వ్యవహరించాలని నిర్ణయించడం ఒక ముందడుగుగా చెప్పవచ్చు. నిజానికి అమెజాన్ కోపరేషన్ ట్రీటీ ఆర్గనైజేషన్ (ఎసిటిఓ) పేరుతో ఈ దేశాలు కొన్ని దశాబ్దాల క్రితమే ఒక కార్యాచరణను రూపొందించుకున్నప్పటికీ అడుగుముందుకు పడలేదు. 14 సంవత్సరాలుగా ఈ దేశాలు ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. దీనిని బట్టే అమెజాన్ విధ్వంసం ఏ స్థాయిలో జరిగిఉంటుందో అర్థం చేసుకోవచ్చు. బ్రెజిల్ నూతన అధ్యక్షుడు లూలా డసిల్వా చొరవతో జరిగిన తాజా సమావేశంలో కొన్ని భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ అమెజాన్ అడవుల పరిరక్షణ విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం కావడం, దాని కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించడం, ఈ కృషికి కలిసి రావాలని అమెరికాతో సహా ఇతర ధనిక దేశాలను సంయుక్తంగా కోరడం వంటి అంశాలు పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో కీలకంగా మారనున్నాయి.

ఏడాదికి సగటున 3,800 చదరపు మైళ్ల అమెజాన్ అడవి విధ్వంసానికి గురవుతోంది. గత శతాబ్ద కాలంలో 20 శాతం ఈ అడవుల విస్తీర్ణం తగ్గింది. ఫలితంగా మూలవాసులైన స్థానిక తెగల ప్రజల ఉనికి సైతం ప్రశ్నార్థకంగా మారింది. లూలాకు ముందు బ్రెజిల్ అధ్యక్షుడిగా ఉన్న బోల్సనారో కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపి పెద్ద ఎత్తున అమెజాన్ విధ్వంసానికి పాల్పడ్డారు. అభివృద్ధి పేరుతో ఆయన అటవీభూమిలో విచ్చలవిడిగా మైనింగ్ కార్యక్రమాలకు అనుమతిచ్చారు. 1970వ దశకం నుండి ఉన్న పర్యావరణ చట్టాలను నీరుగార్చారు. ఆయన నాయకత్వంలోని చివరి ఏడాది (2022)లోనే 50 లక్షల ఎకరాల్లోని అడవులను నరికివేశారంటే ఏ స్థాయిలో విధ్వంసం సాగిందో అర్థం చేసుకోవచ్చు. ఈ నరికివేత ప్రభావం బ్రెజిల్‌పై తీవ్రంగానే పడింది. అతివృష్టి, అనావృష్టులతో ఆ దేశం అతలాకుతలమైంది. ఈ ఏడాది జనవరిలో అధికారం చేపట్టిన లూలా మైనింగ్‌ను నియంత్రించడంతో పాటు, స్థానిక ప్రజలను చైతన్యం చేయడం ద్వారా నరికివేత వేగానికి కళ్లెం వేయగలిగారు. 2030 నాటికి అమెజాన్ నరికివేతను నూరుశాతం అరికట్టాలని లక్ష్యంగా ప్రకటించారు. బెలెమ్ నగరంలో జరిగిన దక్షిణ అమెరికా దేశాల సమావేశ ప్రారంభంలో భద్రమైన భవిష్యత్‌కోసం అమెజాన్‌ను కాపాడుకుని తీరాల్సిందేనన్న లూలా ఉద్ఘాటన వాతావరణ మార్పులపై ఆయన నిబద్ధతకు నిలువెత్తు దర్పణం పడుతోంది.

భూ గోళపు ఊపిరితిత్తులుగా ప్రసిద్ధి కెక్కిన అమెజాన్ అడవుల్లో 30 లక్షల రకాల జంతు జాతులు, 2,500 రకాల వృక్ష జాతులు ఉన్నాయి. భూమి మీద ఉన్న వృక్ష జాతుల్లో మూడవ వంతు ఈ అడవుల్లోనే ఉన్నాయి. 'ఇంటర్ గవర్నమెంటల్ సైన్స్ - పాలసీ ప్లాట్‌ఫామ్ ఆన్ బయో డైవర్సిటీ అండ్ ఎకో సిస్టమ్ సర్వీసెస్ - ఐపిబిఇఎస్ ) నివేదిక ప్రకారం అమెజాన్ విధ్వంసం కారణంగా పది లక్షల జంతుజాతుల ఉనికి ప్రమాదంలో పడింది. వీటిలో కొన్ని ఇప్పటికే కనపడకుండా పోయాయి. ఈ పరిణామం ఇదే మాదిరి కొనసాగితే భూమిమీద జీవరాశి ఉనికే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. అందుకే మానవుడితోపాటు సమస్త జీవజాల మనుగడకు అమెజాన్ పరిరక్షణ అత్యంత కీలకం. అయితే, లాభాపేక్షతో కార్పొరేట్లు విచ్చలవిడిగా అడవుల విధ్వంసానికి పాల్పడుతున్నారు. మనుగడ కోసం అమెజాన్ అడవులపైనే ఆధారపడిఉన్న దేశాల అంతర్గత వ్యవహారాల్లో తరచూ జోక్యం చేసుకుంటూ, రాజకీయంగా, ఆర్థికంగా పెత్తనం చెలాయించే అమెరికా అడవులను ధ్వంసం చేస్తున్న కార్పొరేట్లకే అండగా నిలుస్తోంది. స్థానిక రాజకీయ నాయకులను లొంగదీసుకుని వారికి అనుకూలంగా చట్టాలు చేయించడంతో పాటు, ఆయుధాలనూ సరఫరా చేస్తోంది. ఇంధన వనరుల అన్వేషణ, వినియోగం వంటి ఒకటి, రెండు అంశాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ అడవుల పరిరక్షణ విషయంలో దక్షిణ అమెరికా దేశాలు తమ నిర్ణయాన్ని గట్టిగానే వినిపించాయి. ఇప్పుడు సమావేశం జరిగిన బెలెమ్ నగరంలోనే 2025లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో వాతావరణ మార్పులపై కీలక సమావేశం జరగనుంది. మిగిలిన ప్రపంచదేశాలు తాజా నిర్ణయాల స్ఫూర్తిని అందుకుని ఆ సమావేశంలో ఎలా ప్రతిస్పందించనున్నాయో చూడాల్సిఉంది.

## సిఆర్జెడ్ నిబంధనల సవరణలతో ఆక్వాకు మరింత దోహదం

కాకినాడ, ఆగస్టు 10: కోస్టల్ రెగ్యులేటరీ జోన్ (సిఆర్జెడ్) నిబంధన వల్ల గతంలో కొద్ది పాటి ఇబ్బందులు ఉండేవని ప్రస్తుతం ఆ నిబంధనలను సవరించడం వల్ల ఆక్వా రంగానికి మరింత దోహదపడుతుందని ఆల్ ఇండియా ష్రింప్ హేచరీస్ అసోసియేషన్ కాకినాడ చాప్టర్ అధ్యక్షుడు సత్తి వీర్రెడ్డి అన్నారు. గురువారం అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానికంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి విలేకరులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా వీర్రెడ్డి మాట్లాడుతూ 2005 సిఆర్జెడ్ నిబంధన ప్రకారం 250 మీటర్ల దూరంలో ఆక్వా పరిశ్రమ ఉండకూడదనే ఆ నిబంధనలో ఉండేదని దాన్ని ఇప్పుడు తీసేసారని, అలాగే ఈ జోన్లో రొయ్యల సీడ్తోపాటు చేపలు, పీతలు వంటి మత్స్య ఉత్పత్తులకు కూడా చెరువుల తవ్వకుని సాగు చేసుకోవచ్చనే నిబంధనను తీసుకొచ్చారన్నారు. ఈ విధంగా సుమారు మత్స ఉత్పత్తులకు మేలు చేసే 27 నిబంధనలను సవరించి మేలు చేశారన్నారు. ఈ మార్పునకు కృషిచేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన మంత్రిత్వ శాఖలకు, అధికారులకు వీర్రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అసోసియేషన్ కార్యదర్శి ఎస్ హరినారాయణ మాట్లాడుతూ ఈ 2023వ సంవత్సరంలో మొదట 20టన్నుల నుండి ప్రారంభమై 10వేల టన్నుల ఆక్వా ఉత్పత్తుల స్థాయికి పెరిగిందన్నారు. తద్వారా కేంద్ర ప్రభుత్వానికి విదేశీ మారకం ద్రవ్యం లభించిందని చెప్పారు. దేశవ్యాప్తంగా 550 హేచరీలు రాష్ట్రంలో 450 ఉన్నాయన్నారు. గతంలో తల్లి రొయ్యను పసిఫిక్ మహాసముద్రం ఉత్పత్తి నిమిత్తం తీసుకొచ్చేవారమని ప్రస్తుతం మేకిన్ ఇండియా ప్రోగ్రాంలో అదే రొయ్యను ఇక్కడే ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పారు.

ఈ సమావేశంలో ఈసీ సభ్యులు ఎస్ పెదబాబు, పీవీబి కుమార్, ఎం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు కళ్ళజోళ్ళు, దుస్తులు పంపిణీ



కాకినాడ, ఆగస్ట్ 10: బాదం బాలకృష్ణ క్లాత్ అండ్ గ్లాస్ ప్రాజెక్ట్ ద్వారా 85 మంది పేదలకు ఉచితంగా కళ్ళజోళ్ళ, దుస్తులు రామారావు పేటలోని లైన్స్ క్లబ్ హాల్లో లయన్స్ క్లబ్ పూర్వపు జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ బాలకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడు తూ ఇంత మంది పేదలకు తన చేతుల మీదుగా సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రజలు తమ వద్ద ఉన్న పాత, మంచివైనా కళ్ళజోళ్ళు లయన్స్ క్లబ్ హాల్లో అందించిన వాటికి కొత్త అద్దాలు అమర్చి అవసరమైన వారికి ఇవ్వనున్నట్లు బాదం తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ చైర్మన్ జివిల్ జగన్నాథరావు, మేడిశెట్టి వెంకటరమణ, నేరెళ్ల మురళి, డి రామ సుబ్రహ్మణ్యం ,సతీష్, ఐహెచ్ఎస్కే శ్రీనివాస్, డివి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వేతన ఒప్పందం అమలు చేయాలి




కాకినాడ, (విజయభాను న్యూస్) : డిప్యూటీ లేబర్ కమిషన్ కార్యాలయం వద్ద రైస్ మిల్ జట్టు కార్మికులు ఐఎఫ్టియు అనుబంధంగా ఉన్న కార్మికులు కార్యాలయం వద్ద నూతన వేతన ఒప్పందం అమలు చేయాలని పాత పద్ధతిలో కాకుండా పెరుగుతున్న ధరలు అనుకూలంగా కూలి రేట్లు పెంచాలని గత 7,8 నెలల నుండి ఆందోళన చేస్తున్నారు. కార్మికులకు యాజమాన్యాలకు మధ్యన లేబర్ అధికారులు సమన్వయంతో కూలి రేట్లు పెంచే విధంగా చర్యలు తీసుకోవడంలో లేబర్ అధికారులు విఫలం చెందారని రైస్ మిల్లు యాజమాన్యం మొండి వైఖరి వలన మరిన్ని రోజులు కూలీ కోల్పోతున్నారని కార్మిక కార్యదర్శి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు లేబర్ అధికారులు రైస్ మిల్లులు వద్ద చెకింగ్ లేకపోవడం వలన హాజరు విధానం లేకపోవడం వలన కార్మికులు ఎన్నో సంక్షేమ పథకాలను కోల్పోతున్నారని అన్నారు అలాగే అగ్రిమెంటు రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్న క్రమంలో పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుని రేట్లు పెంచాలని లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు శ్రీకారం చుట్టే ప్రయత్నం చేస్తామని మిల్లులను తిరగలేకుండా ఆందోళన చేయబోతున్నట్లు ఆయన అన్నారు.

డిప్యూటీ లేబర్ కమిషనర్ వారు రైస్మిల్ యజమానులతో మాట్లాడి కొత్త కూలి రేట్లు పెంచడానికి మధ్యవర్తి వహించి కార్మికులకు మేలు చేసే విధంగా వ్యవహరించాలని అన్నారు ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందాయని యాజమాన్యాలకు కొమ్ముగాస్తు న్నాయని కార్మికులు మరింత ఉద్యమస్ఫూర్తితో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.

అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డీసీఎల్ వారికి అందజేశారు అయినా యాజమాన్యంతో మాట్లాడి ఇరు వర్గాలకు చర్చలు నిర్వహిస్తామని త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నల్ల శ్రీను సూరంపూడి గంగరాజు చల్లా శ్రీను గేదెల సూరిబాబు ఎం గణేష్ కర్రి రాఘవ మేడపాటి సత్తిబాబు గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు తోనే భవిష్యత్ గ్యారంటీ

### సుంకర పావని తిరుమల కుమార్

కాకినాడ, (విజయభాను న్యూస్) : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన "మహిళా శక్తీ" తో భవిష్యత్తు గ్యారెంటీ పథకాల ప్రచారంలో భాగంగా కాకినాడ 45వ డివిజన్ నందు ఇంటింటికి కరపత్రాలు పంపిణి చేస్తూ సిలిండర్ల నమూనాలు ప్రదర్శిస్తూ వారికీ మహిళా శక్తీ పథకాలను వివరించిన EX మేయర్ & కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్. సుంకర పావని ఈ సందర్భంగా మాట్లాడుతు మహాశక్తి పేరిట అనైక పథకాలు ప్రవేశపెట్టిన మహానుభావుడు చంద్రబాబు అని సుంకర పావని కొనియాడారు.

మహిళల అభివృధి కోసం ప్రవేశపెట్టిన పథకాలని ఈవి అన్ని కుడా ప్రజలకి, మహిళలకి వివరిస్తున్నామని మరి ముఖ్యంగా చూసుకుంటే తల్లికీ వందనం అనే పథకం ద్వారా ప్రతి కుటుంబంలో ప్రతి బిడ్డకు రూ15,000 చప్పున లబ్ది పొందుతారని,రాష్ట్రాన్ని రాక్షస పాలన నుండి విముక్తి చెయ్యగల శక్తి మహిళలకు మాత్రమే ఉందనీ,రాష్ట్ర ప్రజల బ్రతుకులు చిందరవందర అయిపోయాయని, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్ర జనాభాలో సగం మంది ఉన్న మహిళలు రాష్ట్ర ప్రగతి కోసం, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ఈ దుర్మార్గపు వైస్సార్సీపీ ప్రభుత్వ విధానాలను తెలుసుకున్నారని. మహాశక్తి కార్యక్రమానికి మహిళల నుండి విశేష స్పందన లభిస్తుందని, చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి గా మరల గెలిపించాలని ప్రతీ మహిళ కోరుకుంటున్నది,తెలుగుదేశం ప్రభుత్వం కోసం ప్రజలందరూ ఎదురు చూస్తున్నారని సుంకర పావని తిరుమల కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ముమ్మిడి త్రిమూర్తులు,ఇతంశెట్టి చిరంజీవి, చిత్తజల్లు సత్యవాణి, చింతలపూడి మంగ మరియు మహిళలు పాల్గున్నారు. సుంకర పావని తిరుమల కుమార్, EX మేయర్ & కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు.

## పలు కుటుంబాలను పరామర్శించిన సత్తిబాబు



యానం, విజయభాను, యానం నియోజకవర్గం లో ఇటీవల అకాల మరణం చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన ఏపీ బీసీ శాఖ ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు. పరామర్శించిన కుటుంబాలలో చింతంగంగ, మేడిశెట్టి చైతన్య, పబ్బినేడి సత్యవేణి, తదితరకుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యులను అడిగి మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వివిధ సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## సమయం (కవి)

### శ్రీకృష్ణ దేవుడు

అదిగదిగో దేవుడు
శ్రీ కృష్ణ దేవుడు
సర్వ మంతా వున్నాడు.
పరమాత్ముని తలచుటయే పుణ్యమైన దినమని
ప్రతి దినము పరమావధి మీరని
గోవర్ధన గిరినెత్తి-భయమన్నది పోగొట్టి
వెతలు మోత మోసిరి- ప్రజలు చెంత నిలిచిరి
క్షణమంత పిలుపుతో - సాయమెంతో వుందని
శ్రమజీవన సాధనలో - సర్వజీవ రాసివి;
కొరత లేని జీవనం - ప్రతి ప్రాణికి ప్రాప్తివి.
పాడగా పాటయందు
ఆడగా ఆటయందు
పనిపాటులు యందును
చిత్తం, శరణం అనుకొని
లేనిదంటు తీరెను
ఉన్నదెంతో యిచ్చెను
విశ్వమంత దివ్యము - దివ్యమైన తేజము.

కవిత రచన :
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

a **మేషం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. C **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కాం౯మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యో గస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయా ణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంప తుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

## టోకురు పంచాయతీ పరిధిలో పూలుగుడ చెక్ డ్యాం మంజూరు



అనంతగిరి, విజయభాను, న్యూస్, అనంతగిరి మండల పరిధిలో గల టోకూరుపంచాయతీ పంచాయతీ హెయిర్ పిన్ బెండ్ 7 పూలుగుడ చెక్ డామ్ 14 లక్షల మంజూరైనది నిర్మాణాన్ని కిల్లి మొసియా సర్పంచ్, టోకురు, పరిశీలిస్తున్న ఎస్.ఎమ్.ఐ డి.ఇ జగదీష్ అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు,టోకూరు సర్పంచ్ కిల్లో.మోస్య,వైస్ సర్పంచ్ గెమ్మెల.నర్సన్న ఎస్.ఎమ్.ఐ జే.ఇ త్రినాధ్ నరాజీ సురేష్ తదితరులు

## మృతుడు చింతల చంద్రశేఖర్ కుటుంబానికి రూ.5లక్షలు ఆర్థికసహాయం



గాజువాక ( విజయభాను న్యూస్) : ఈ నెల 2వ తేదీన పాత గాజువాక జంక్షన్లో ప్రమాదవశాత్తు మరణించిన చింతల చంద్రశేఖర రావు కుటుంబానికి గడిగట్టు చారిటబుల్ ట్రస్ట్ 3 లక్షల రూపాయలు. మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మృతులు కుటుంబానికి చేయూతనిచ్చారు. గురువారం గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాధితులకు గడిగట్టు చారిటబుల్ ట్రస్ట్ ఇచ్చిన 3 లక్షల రూపాయలు చెక్కు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సమీకరించిన రెండు లక్షల రూపాయలు నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి స్వచ్ఛంద సంస్థలు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు,నాయకులు సింగూర్ అనంత్, గోమాడ వాసు. కె.హరికృష్ణ, కె పోలైరాజు, కొరికిన చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



విశాఖ తూర్పు నియోజకవర్గం కార్యాలయంలో నూతనంగా నియమితులైన విశాఖ తూర్పు నియోజకవర్గం పార్టీ పరిశీలకులు సూర్యనారాయణ రెడ్డి (బాబి రెడ్డి) ని విశాఖ తూర్పు నియోజకవర్గం కార్పొరేటర్లకు మరియు వార్డు ఇన్చార్జ్ లకు పరిచయం చేసిన విశాఖ తూర్పు సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల. రానున్న రోజుల్లో సమన్వయంతో పనిచేయాలని బాబీ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి రవి రెడ్డి, కార్పొరేటర్లు గుడ్ల విజయసాయి సత్య రెడ్డి, ఉమ్మడి స్వాతి దాస్, కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు ఇన్చార్జిలు జగ్గుపల్లి జయ అప్పలరాజు, పుక్కెళ్ళ ధనలక్ష్మిశంకర్, సూరాడ వెంకటలక్ష్మిదాస్, ప్రసాదాలు భాగ్యానంద్ , మధుపాడు రవికుమార్,మాజీ కార్పొరేటర్ దల్లి రామకృష్ణ రెడ్డి, సత్తి మందా రెడ్డి ,పీల్లా వెంకట్ తదితరులు హాజరయ్యారు.

## కెజీబివి విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ మోసిన్ స్కూల్ హెల్త్ ఐ కేర్ ప్రోజెక్ట్ సౌజన్యంతో విశాఖపట్నం ఐ బ్యాంక్ రీసెర్చ్ ట్రైనింగ్ ట్రస్టీ ఆధ్వర్యంలో భీమిలిలో ఉన్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేసారు. డా. సాయి క్రిష్ణ కుమార్, సిహెచ్. వంశీ కృష్ణ నేత్రుత్వంలో వైద్య బృందం మరియు సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 270 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా వారిలో 16 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది కె. రమణ, ఏ. శాంతి, పి. రమ్యశ్రీ, బి. సూరి దేవుడుతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు యువకుడు మృతి

భీమునిపట్నం : విజయభాను న్యూస్ విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా,అజీరాం గ్రామానికి కు చెందిన ధర్మవరపు అప్పన్న కుమారుడు ధర్మవరపు రాము (29) విశాఖ ,దొండపర్తి లో కారు డ్రైవర్ గా పనిచేస్తున్నారు. అయితే బుధవారం రాము స్నేహితుడు దాసు పుట్టినరోజు సందర్భంగా 13 మంది స్నేహితులుతో కలిసి భీమిలి బ్యాంకు కాలనీ దగ్గర ఉన్న అనీల్ ప్రసాద్ రీసార్ట్స్ కు వెళ్ళినట్లు తెలిపారు. అయితే అదేరోజు రాత్రి సుమారు 9 గంటలకు రాము స్విమ్మింగ్ పూల్ లో దిగి స్విమ్మింగ్ చేసుకుని బయట ఉన్న ఫోల్ ను ముట్టుకుని కరెంట్ షాక్ కు గురై అపస్మారక స్థితిలో ఉండడం చూసి పెదగాడి అనీల్ అనే స్నేహితుడు వచ్చి రాము ను లాగేసరికి అనీల్ కు కూడా కరెంట్ షాక్ తగిలి పక్కకు పడిపోయాడు దాంతో మిగిలిన స్నేహితులను పిలిచి రామును సంగివలస ఎఎన్ హెచ్ కు తరలించారు. వైద్యులు రాము ను అప్పటికే చనిపోయినట్లు నిర్ధారణ చేసారనీ పోలీసులు తెలిపారు. రాము తండ్రి అప్పన్న ఫిర్యాదు మేరకు భీమిలి ఎస్.ఐ భరత్ కుమార్ రాజు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

### భీమిలి జివిఎంసి వార్డు పరిధిలో వైకాపా నాయకులు ఓటర్లు నమోదు

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జీ విఎంసి భీమిలీ జోన్ 3వ వార్డ్ పరిధిలో పోలింగ్ బూత్ 173 లో బిఎల్వో సాగర్ ఆధ్వర్యంలో వైకాపా నాయకులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలించారు. 173 బూత్ లో తొలగింపులు , కొత్త ఓటర్ల నమోదు ,వలస వెళ్లిన వారి వివరాలు జాగ్రతగా పరిశీలించి 173 బూత్ పరిధిలో 18సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదు కాకపోయినా వారివి బిఎల్వో ఆధ్వర్యంలో ఫామ్ 6 ద్వారా నమోదు చేసే విధంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అప్పికొండ వీధి సచివాలయం కన్వీనర్ రాంభక్త దేవి ,వై యస్ ఆర్ సి పి నాయకులు ఎర్నింటి అచ్చిబాబు, టీడీపీ నాయకులు కనకల అప్పలనాయుడు, అప్పికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మండల సర్వసభ్య సమావేశం



పరవాడ:-పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో వ్యవసాయం , విద్య, ఆరోగ్య , నీటిపారుదల , గృహ నిర్మాణ, తదితర శాఖల పై పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మా లక్ష్మీ మండల అధికారుల తో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు వారి పంచాయతీ సమస్యలకు మరియు శాఖల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు , ఎంపీడీవో హేమ సుందరరావు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీపీసీ సింహాద్రి లో భారి ప్రమాదం



పరవాడ :-పరవాడ మండలం సింహాద్రి భారీ ప్రమాదం సంభవించింది..ఎన్టీపీసీ యూనిట్ 1 లో కన్వీనర్ బెల్ట్ ట్రాక్ తెగి పడడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు.. మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది వాళ్ళని గాజువాక ఆర్కే హాస్పిటల్ తరలించారు..కన్వీనర్ బెల్ట్ ట్రాక్ రిపేర్ వర్క్ చేస్తుండగా జరిగిన ప్రమాదం అని, కనీసం భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఈ ప్రమాదం సంభవించిందని సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు...వివరాలు తెలియాల్సి ఉంది...

### టేక్ హెూమ్ రేషన్ కిట్లు పంపిణీ చేసిన వైస్ ఎంపీపీ భూషి



పరవాడ : పరవాడమండలం వాడ చీపురుపల్లి పంచాయతీ పరిధిలో సంపూర్ణ ఆరోగ్యం కోసం సర్కార్ ప్రభుత్వం అందిస్తున్న వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ లో భాగంగా టేక్ హెూమ్ రేషన్ కిట్ ల ను గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన పరవాడ వైస్ ఎంపీపీ భూష అప్పలరాజు, లంకెలపాలెము కోప్రటివ్ బ్యాంకు చైర్మన్ బురద రాజు, వైసీపీ కన్వీనర్ కుంద్రపు తాతాజీ చేతలు మీదుగా పంపిణీ చేశారు.. వై.యస్.ఆర్.సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు 3 కేజీల ఫోర్టిఫైడ్ బియ్యం,2 కేజీల రాగిపిండి,25 కోడి గుడ్లు, 5 లీటర్ల పాలు,1 కేజీ కందిపప్పు,1 కేజీ అటుకులు,అరలీటర్ వంటనూనె,250 గ్రాముల బెల్లం,250 గ్రాముల వేరుశెనగ చిక్కి,250 గ్రాముల ఖర్జూరం అందించడం జరుగుతుంది అనిఅన్నారు.. ఈ యొక్క కార్యక్రమంలోసెక్రయిటరీ మురళీధర్ పాట్నయ్యక్, వాలోంటర్స్, సచివాలయం అధికారులుతదితరులు పాల్గొన్నారు..

# అమరవీరులను స్మరించుకోవడం మన విధి

### నంతగిరిలో 'నా మట్టి - నా దేశం' కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి



అనంతగిరి, విజయభాను న్యూస్, అనంతగిరి : సంరక్షణకు వారి కుటుంబాలను సైతం విడిచిపెట్టి దేశ సరిహద్దుల్లో నిత్యం కాపు కాస్తు అసువులు బాసిన అమరవీరులను స్మరించుకోవడం, అదేవిధంగా దేశ స్వాతంత్ర సిద్ధిలో భాగంగా అమరులైన స్వాతంత్ర వీరులకు నివాళులర్పించడం భారతీయులుగా మన విధి అని ఎంపీపీ శెట్టి నీలవేణి అన్నారు. అనంతగిరి మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం' నా మట్టి -నా దేశం కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పై విధంగా స్పందించారు.స్వాతంత్ర దినోత్సవ సమీపిస్తున్న సమయంలో ఈ విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అందులో భాగస్వాములు ఉండడం గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు.ఈ నేల తల్లి లేనిదే మన మనుగడ లేదని దాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు జడ్పిటిసి లిదీసరి గంగరాజులి సర్పంచ్ లిసోమెల రూతులి కో ఆప్షన్స్ సభ్యుడు లిషేక్ మదీనాలి ఎంపీడీవో ఏవివి కుమార్, ఏపీవోలు అర్జున్, నాయుడు ,ఈసీ పవన్ సూపరిండెంట్ ఏవో లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రామచందర్రావు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది ఏపీఎం సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగేతర శక్తిగా పాలిస్తున్న వైసీపీ ప్రభుత్వం

- టిడిపి నాయకులు మీద క్రిమినల్ కేస్ పెట్టడం అన్యాయం.
- పెన్నా-వంశధార పరిశీలన యాత్ర విజయవంతంతో అక్కసు వెళ్లగక్కుతున్నారు.
- నాలుగేళ్లలో ప్రాజెక్టులకు తట్టెడు మట్టి వెయ్యలేదు.
- ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ఖండిస్తూ విశాఖ పార్లమెంట్ అనుబంధ కమిటీల నిరసన కార్యక్రమం



విశాఖపట్నం (విజయభాను న్యూస్): రాజ్యాంగేతర శక్తిగా పాలిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి గద్దె దిగే రోజు దగ్గరపడిందని విశాఖపట్నం పార్లమెంట్ అనుబంధ కమిటీలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ఖండిస్తూ నిరసన కార్యక్రమం జీవియంసి గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.ముందుగా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ అనుబంధ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మన అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎక్కడికి వెళుతున్న ప్రజలు నీరాజనాలు పడుతున్నారని, యువ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు అడుగడుగునా మహిళలు హారతులు పడుతుంటే అది చూసి ఓర్వలేక అక్కసుతో ఫ్లెక్సీలు చింపి రెచ్చగొట్టే విధంగా పోలీసులతో ఒకవైపు, వైసీపీ మూకలు మరో వైపు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజలు తిరగబడే సరికి ఇప్పుడు బాబు మీద అక్రమంగా కేసులు పెట్టడం ఇది అరాచకం అని అన్నారు. ముదువీడులో టిడిపి అధినేత చంద్రబాబు పై కేస్ పెట్టడం దారుణమని. పెన్నా వంశధార ప్రాజెక్ట్ పరిశీలన యాత్ర పులివెందులలో విజయ వంతం మైంది. ప్రతి పక్ష నేతకు పెరుగుతున్న జనాదరణ తట్టుకోలేక అన్నమయ్య జిల్లా లో అక్రమ కేసులు పెట్టారు. రాయలసీమ లోనే టిడిపి హవా చూపించారు, ఉత్తరాంధ్ర లో ఇంకెంత ప్రభంజనం ఉంటుందో అని ఈ కేసులు పెట్టారని అన్నారు. వైసీపీ పార్టీ అధికారం చేతబట్టి రాష్ట్ర భవిష్యత్తును సర్వనాశనం చేసింది. దానిని రాష్ట్ర ప్రజానీకానికి తెలిసేలా రాష్ట్రమంతటా తిరుగుతున్న చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టడం నిజంగా సిగ్గుచేటని దుయ్యబట్టారు. వైసీపీ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, విద్రోహ చర్యలను తెలుగుదేశం పార్టీ నేతలు ఎండగడుతుంటే అధికారాన్ని అడ్డుపెట్టి అక్రమ కేసులు పెట్టడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిన విజయ్ కుమార్, అధ్యక్షులు తమ్మిని విజయ్ కుమార్, బుడుమురు గోవిందు, ఉరికూటి డేవిడ్, నక్క లక్ష్మిణ రావు, మొల్లేటి కుమార్ స్వామి ,షేక్ రామ్ తుల్లా, రాజమండ్రి నారాయణ, గొల్లంగి ఆనందబాబు, టీ త్రినాథ్ , బొట్ట పరదేశి యాదవ్, దాసన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి, అనసూయ, మధు, గనగళ్ళ సత్య, మహమ్మద్ గౌస్, కాళీ ప్రసాద్, చిన్ని, పెద్దాడ పైడ్రాజు, రాజ్ కుమార్, స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

# పులిపిర్ల సమస్యకు సహజ సిద్ధమైన పరిష్కారాలు..!



హైదరాబాద్ : పులిపిర్లు సమస్య తో బాధ అంత ఇంతా కాదు. శరీరం పై అనేక ప్రాంతాల్లో వస్తుంటాయి. పెద్దగా నొప్పి లేకపోయినా వీటివల్ల ఇబ్బందులు చాలానే ఉన్నాయి. అటువంటి వాటిని సహజంగా లభించే వాటితో సులువుగా నిర్మూలించవచ్చు.

-రావి చెట్టు పై బెరడును కాల్చి బూడిద చేసి సున్నపు నీరు తేటను కలిపి నిల్వచేసుకుని తగినంత మిశ్రమంలో కొద్దిగా నెయ్యి వేసి పులిపిర్ల పై పూస్తూ ఉంటే అవి రాలిపోతాయి.

- చిటికెడు అతిమధురం పొడి,చిటికెడు అశ్వగంధ పొడి, రెండు చుక్కలు కొబ్బరి నూనె ,రెండు చుక్కలు నిమ్మరసం వేసి బాగా కలిపి అల్లంను పుల్లలగా సన్నగా కట్ చేసుకుని ఈ అల్లం పుల్లతో పై పేస్టు ను తీసుకుని పులిపిరి పై రాయాలి. అలా చేస్తే ఫలితం కనిపిస్తుంది.

-చిన్న పులిపిర్లు ఉన్నవారు అల్లం, నీరు, సున్నం సమానంగా కలిపి మెత్తగా పేస్ట్ చేసి వాటిమీద రాస్తే అవి అరిగిపోతాయి.

-పులిపిర్లు పోవాలంటే ప్రతిరోజూ కాలిఫ్లవర్ రసం, బంగాళా దుంప రసం, వెల్లుల్లిపాయ రసం క్రమంగా రాస్తుంటే పులిపుర్లు రాలిపోతాయి.

-కొత్త సున్నం, మంచి పసుపు కలిపి రాసుకుంటే పులిపిర్లు రాలి చర్మం శుభ్రంగా ఉంటుంది.

-పులిపిర్లు రాలిపోయిన తరువాత మచ్చపోవటానికి తేనె, నిమ్మరసం కలిపి రాయాలి.

-అరటి తొక్కను చిన్న ముక్కగా కట్ చేసి పులిరిపై అతికించి దానిపై ప్లాస్టర్ వేసి అతికించాలి. అలా రాత్రంతా ఉంచి పొద్దున్నే తీసివేయాలి.

-ఉసిరి గుజ్జును రాస్తే పులిపిరి రాలిపోతుంది. వెల్లుల్లి రసాన్ని కూడా పులిపిరిని నివారించడానికి ఉపయోగించవచ్చు.

-బొప్పాయి పాలు కూడా పులిపిరి నివారణ లో ఎంతో బాగా పనిచేస్తుంది. -అల్లం ముక్కను సున్నంలో తడిపి పులిపిరిపై పెట్టాలి. కానీ, సున్నం వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. వీటిని నివారించడానికి శరీరాన్ని ఎప్పుడు పొడిగా ఉండనివ్వాలి. స్నానం చేసిన తరువాత శరీరాన్ని చక్కగా తుడుచుకోవాలి. తడిగా ఉన్న సాక్సులను వాడకూడదు. పులిపిర్లను గిచ్చకూడదు. కట్ చేయకూడదు ఆముదాన్ని పులిపిర్లపైనా రాస్తే ఫలితం ఉంటుంది. ఇలా తరచుగా చేయడం వల్ల పులిపిర్ల సమస్య పరిష్కారం అవుతుంది.

# బట్టతల ఉన్నవాళ్లు మందులు వాడితే ఇక అంతే!



అత్యాశకు పోతే ఉన్నది కూడా ఊడి చేతిలోకి వస్తుంది. బట్టతల వచ్చిందని ట్రీట్‌మెంట్ తీసుకుంటే అనుకోని ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ముఖ్యంగా మహిళలకు బట్టతల సమస్య అంతగా బాధపెట్టదు. ఈ సమస్య పురుషుల్లోనే ఎక్కువగా ఉంటుంది. ఒత్తైన జుట్టు కోసం పురుషులు వాడే మందులు వారి లైంగిక జీవితాన్ని నాశనం చేస్తున్నాయట. ఈ విషయం ఓ అధ్యయనంలో బయట పడింది. దీని గురించి తమ వద్దకు వచ్చే పేషెంట్లకు డాక్టర్లు చెబుతున్నప్పటికీ ట్రీట్‌మెంట్ ప్రారంభించండి అంటున్నారు. వీరు వాడే మందులలో ఫినాస్టెరాయిడ్, డూటా స్టెరాయిడ్‌లు ఉంటాయని చెబుతున్నారు. వీటి కారణంగానే లైంగిక సామర్థ్యం తగ్గిపోతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీని ప్రభావం కొందరిలో తాత్కాలికంగా కనిపిస్తుంది. మరికొందరిలో ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

# చిన్నతనంలో ఒత్తిడికి గురైతే ఈ సమస్యలు తప్పవు!



చిన్నపిల్లలు ఒత్తిడికి గురైతే వారు పెరిగే కొద్ది దాని ప్రభావం ఆరోగ్యం మీద పడుతుంది. దీంతో గుండెపోటు, డయాబెటిస్ వంటి వ్యాధుల బారిన పడుతారని అధ్యయనంలో తేలింది. అందుకే చిన్నపిల్లలను ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉంటుంది. 7, 11, 16, 23, 33, 42 ఏండ్ల వయసున్న 7 వేలమంది మీద పరిశోధన జరిపారు. వీరిలో ఆందోళన, ఒత్తిడి వంటి లక్షణాలను పరిశోధకులు సేకరించి అధ్యయనం చేసిన తర్వాత వెల్లడించారు. కాబట్టి పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వారు బాల్యంలో ఆనందంగా ఉండేలా చూసుకోవాలి. లేదంటే 30 ఏండ్లు వచ్చేసరికి గుండె సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.


బాల్యం ప్రతిఒక్కరికీ తీపి గురుతుగా ఉండాలి తప్ప బాధాకరంగా గడవకూడదు. చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటే ముఖంలో చిరునవ్వు చిందించాలి. అలా ఉన్నవారి జీవితం అంతా ఆరోగ్యవంతంగా ఉంటారు. అంటే..

# తుమ్ములు.. ముక్కులో రక్తం.. ఎందుకు?



మా పాపకు 12 ఏండ్లు. తనకు నాలుగు రోజులుగా ముక్కు బ్లాక్ అవుతున్నది. తుమ్ములు వస్తున్నాయి. నిన్న రాత్రి ఊపిరి ఆడట్లేదంటూ గోల పెట్టింది. ఇవాళ తుమ్ములు ఆగకుండా వచ్చాయి. ఆ తరువాత ముక్కులో నుంచి రక్తం వచ్చింది. ఇలా ఎందుకు అయింది? దీనికి పరిష్కారం ఏమిటి? - మనస్విత, కామారెడ్డి ఇలా జరగడానికి కారణం ఎడమ వైపు ముక్కులో అలర్జీ, సైనస్ ఇన్‌ఫెక్షన్ ఉండటమే. దీనివల్ల ముక్కులో నీటి పదార్థాలు ఎక్కువగా చేరుతాయి. అలర్జీతో ముక్కులో కొన్ని రకాల జీవరసాయన చర్యలు జరగడం వల్ల రసాయనాలు ఎక్కువగా తయారవుతాయి. వీటివల్ల తుమ్ములు వస్తాయి. ఇలా తుమ్ములు ఆగకుండా వచ్చినప్పుడు అలర్జీకి సంబంధించిన మందులు వీలైనంత తొందరగా మొదలు పెట్టాలి. దాంతో రక్తస్రావం నివారించవచ్చు. అలర్జీ జన్యువుల ద్వారా వచ్చే సమస్య ఇది. కొన్నేండ్ల పాటు ఉంటుంది. ఈ సమస్య తీవ్రత ఎక్కువగా ఉండవచ్చు లేదా తక్కువ ఉండవచ్చు. అందువల్ల అలర్జీకి సంబంధించిన మందులు క్రమం తప్పకుండా చాలా కాలం వాడాల్సి ఉంటుంది. సైనసైటిస్, ఆస్తమా సమస్యలు రాకుండా నివారించవచ్చు. ముక్కు బ్లాక్ కావడం, తుమ్ములు రావడానికి ముందే ముక్కులో అలర్జీకి సంబంధించిన చర్యలు జరుగుతాయి. వీటివల్ల ముక్కు లోపల చర్మం పాడవుతుంది. ఇది 30 నుంచి 40 శాతం పాడైన తరువాత అలర్జీ లక్షణాలు బయటపడుతాయి. మందులు మొదలుపెట్టిన వారం రోజులకే అలర్జీ తగ్గిపోయినప్పటికీ ముక్కు లోపల జరిగే ఉత్ప్రేరకాల ప్రక్రియ కొన్ని వారాలు, నెలల పాటు జరుగుతుంది. ఈ ప్రక్రియ వల్ల చర్మం పాడవకుండా ఉండాలంటే అలర్జీ మందులు లక్షణాలు తగ్గిన తరువాత కూడా కనీసం రెండు మూడు నెలలు వాడాలి. అలా వాడటం వల్ల ఆస్తమా రాకుండా ఆపవచ్చు. వీలైనంత త్వరగా నిపుణుడిని సంప్రదించడం మంచిది.

# చిన్నారులపై ఆన్‌లైన్ క్లాసుల ప్రభావం




హైదరాబాద్ : కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు మూతపడ్డాయి. అయితే, విద్యాసంవత్సరం నష్టపోకుండా ఉండేందుకు విద్యార్థులు ఇంటి వద్దనే ఉండి చదువుకునేలా ఆన్‌లైన్ క్లాసులకు ముందుగా ప్రైవేటు విద్యాసంస్థలు తెరలేపాయి. నిత్యం ఏడెనిమిది గంటలకు పైగా చిన్నారులను కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్ల ముందు కూర్చోబెడుతుండటంతో వారు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తేలింది. ఉదయం నిద్ర లేచింది మొదలు ఏడెనిమిది గంటల పాటు ఆన్‌లైన్ క్లాసులతో చిన్నారులకు విశ్రాంతి లేకుండా చేస్తున్నాయి. అదేపనిగా ఎదురుగా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరంపై దృష్టిసారిస్తూ ఉండటం, స్క్రీన్‌పై అక్షరాలు కనిపించక కళ్లు పెద్దవి చేసి చూడటం వంటి కారణాల వల్ల చిన్నారుల కండ్లల్లో నీరు లేకుండా పోయి డ్రై ఐస్‌గా మారుతున్నాయి. ఫలితంగా కళ్ళు కదిలేటప్పుడు ఘర్షణ పెరిగి గాయాలవుతాయని వైద్యనిపుణులు చెప్తున్నారు. లాక్‌డౌన్ తరువాత కంటి సమస్యలతో చిన్నారులు బాధపడుతున్న కేసులు మునుపటి కంటే మూడు నుంచి నాలుగు రెట్లు పెరిగాయని వైద్యులు చెప్తున్నారు. గంటలకొద్ది ఎలక్ట్రానిక్ పరికరాలకు కళ్ళప్పగించడంతో ప్రతికూల వ్యత్యాసాన్ని కలిగించడమే కాక, శారీరక, మానసిక అభివృద్ధి కూడా నిలిచిపోతుందని నిపుణులు అంటున్నారు. కళ్ళజోడు పెట్టుకునే విద్యార్థుల సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోంది. కళ్ళు క్షీణించడం, తలనొప్పి, తల భారంగా అనిపించడం, కార్నియా దెబ్బతినడం, మైగ్రేన్ వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు చిన్నపిల్లల వైద్యులు గుర్తించారు. అదేపనిగా దగ్గరి నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలను చూసేవారిలో కంటి లోపలి నుంచి తిరిగే కండరాలు చిరిగిపోవటం ప్రారంభించి కొన్ని రోజుల తరువాత పిల్లలు సమీపంలోని విషయాలను చదవలేరని వారు చెప్తున్నారు.

**ఇలా జాగ్రత్త పడండి**

ఆన్‌లైన్ తరగతులకు హాజరయ్యే విద్యార్థులు అదేపనిగా కంప్యూటర్, మొబైల్ స్క్రీన్లపై చూడకూడదు. ప్రతి 20 నిమిషాలకు కళ్లకు విశ్రాంతి ఇవ్వాలి. నిరంతరం పనిచేస్తుంటే కళ్ళలో కందెన వంటి చుక్కలు లేదా కృత్రిమ కన్నీటి చుక్కలను వాడండి. తలనొప్పి ఉంటే కళ్లను పరీక్ష చేయించుకోవాలి. రేడియేషన్‌ను ఎక్కువగా ఇచ్చి క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే పాతకాలం కంప్యూటర్లకు దూరంగా ఉండాలి. ఎల్‌సీడీ, పీపీపీపై పని చేయండి.

చిన్న పిల్లలను మొబైల్ లేదా కంప్యూటర్‌పై ఎక్కువసేపు చూడకుండా ప్రయత్నించండి. ప్రతి అర్థగంటకు ఒకసారి కూర్చున్న చోటు నుంచి కదలడం అలవాటు చేసుకోవడం ద్వారా మోకీళ్ల నొప్పులు, ఇతరత్రా సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

# గుండెపోటు రాకుండా ఉండాలంటే..



ఒకవైపు వైద్యరంగంలో అత్యాధునిక చికిత్సలన్నీ మన ముంగిటికి వచ్చి వాలుతున్నాయి. మరోవైపు గుండెపోటు కేసులూ పెరిగిపోతున్నాయి. ఒకప్పుడు 50, 60 ఏండ్లు దాటితే వచ్చే గుండె సమస్యలు.. ఇప్పుడు 30ల్లోనే పలకరిస్తున్నాయి. గుండె అనేది శరీరంలోని ముఖ్యమైన అవయవం. గుండె పనితీరు సజావుగా ఉంటేనే శరీరంలోని అన్ని అవయవాల పనితీరు మెరుగ్గా ఉంటుంది. గుండె పనితీరు సరిగ్గా లేదంటే ఆ ప్రభావం ఇతర అవయవాలపై పడుతుంది. రక్తాన్ని ఫిల్టర్ చేసి శరీరంలోని ప్రతి భాగానికి అక్సిజెనెటేడ్ రక్తాన్ని ఆర్టెరీస్ ద్వారా సరఫరా చేయడంలో గుండె ప్రధాన పాత్ర పోషిస్తుంది. కొన్ని వ్యాధుల వలన లేదా కొన్ని గాయాల వలన గుండె సరిగ్గా పనిచేయకపోతే శరీరంలోని ఇతర అవయవాలకు రక్త సరఫరాలో ఆటంకాలు ఏర్పడవచ్చు. తద్వారా, వాటి పనితీరు కూడా దెబ్బతింటుంది. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిళ్లు, ఆందోళన వంటి సమస్యల వల్ల గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయని చెబుతున్నాయి కొన్ని పరిశోధనలు.

కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా ప్రజలు ఎక్కువ సమయం ఇంట్లోనే గడుపుతున్నారు. అయితే తగినంత శారీరక శ్రమ లేకపోవడం, అతిగా తినడం వల్ల గుండెపోటు, అధిక రక్త కొలెస్ట్రాల్ వంటి సమస్యలు చిన్న వయస్సులోనే సంభవిస్తున్నాయి. శారీరక వ్యాయామం లేకపోవడం వల్ల, చాలా మంది ప్రజలు ఈ రోజు అనేక వ్యాధులతో బాధపడుతున్నారు. అధిక రక్తపోటు, తక్కువ రక్తపోటు, స్ట్రోక్, గుండెపోటు, పెరిగిన కొలెస్ట్రాల్ వంటి గుండె సంబంధ వ్యాధులు వంటివి మనపై దాడి చేస్తాయి.

**గుండెపోటు ఎందుకు వస్తుంది..**

క్రమరహిత నిత్యకృత్యాలు, కొవ్వు ఎక్కువగా ఉండే ఆహారం తినడం, వ్యాయామం చేయకపోవడం వల్ల రక్త ధమనుల్లో కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, రక్త రవాణా ప్రభావితమవుతుంది. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండెకు రక్తం సరఫరా చేసే ధమనులు తగ్గిపోతుంటే, గుండె ఒత్తిడి చెందడం ప్రారంభించి చివరికి వ్యాధిగా మారుతుంది. క్రమరహిత దినచర్య కారణంగా గుండెపోటు చిన్న వయస్సులో కూడా కనిపిస్తుంది. ఈ సమస్యతో బాధపడుతున్న వ్యక్తి ఛాతీ, చేతులు, దవడ, భుజం లేదా మెడలో నొప్పిని అనుభవిస్తాడు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వాంతులు, కడుపు నొప్పి, చెమట, అధిక అలసట, మైకం కమ్మడం లేదా మూర్ఛ వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్నిసార్లు ఎలాంటి లక్షణాలు కనిపించకుండానే గుండెపోటు వస్తుంటుంది. నడిచినా, మెట్లెక్కినా ఆయాసం, గుండెలో నొప్పి, గుండె పట్టేసినట్లు ఉండటం, ఒక్కోసారి భోజనం చేసిన తర్వాత కూడా ఇలా జరగొచ్చు. ఛాతీలో నొప్పి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఇలాంటి సమస్య వచ్చిన సందర్భాల్లో ఒక్కరే దవాఖానకు వెళ్లకుండా కుటుంబసభ్యులు, స్నేహితులను తీసుకెళ్లాలి.

**ఛాతీలో నొప్పివచ్చినప్పుడు..**

ఛాతీలో నొప్పి అనిపిస్తే మొదట గుండె పరీక్షలు చేయించాలి. ఈసీజీ పరీక్షలో గుండె కొట్టుకునే తీరును గుర్తించవచ్చు. ఒత్తిడి పరీక్షతోపాటు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ గురించి రక్త పరీక్షలు చేస్తారు. ఛాతీలో నొప్పి ఉన్నప్పుడు భయపడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఈ రోజుల్లో దాని కోసం అనేక రకాల ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

**గుండెపోటు రాకుండా ఉండటానికి హోం రెమెడీస్**


గుండెపోటు రాకుండా చూసుకోవడానికి మన ఇంట్లోనే అనేక ఔషధలు అందుబాటులో ఉన్నాయి. వీటిని నిత్యం ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. వెల్లుల్లి, అల్లం, నిమ్మ, ఆపిల్ వెనిగర్, తేనె వంటివి ప్రతిరోజుల తీసుకునేలా మెనూ సిద్ధం చేసుకోవాలి. పరిగడుపునే నీటిలో తేనె, నిమ్మరసం కలుపుకొని తాగడం వలన గుండె సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

**ఈ జాగ్రత్తలు తీసుకోవాలి..**

ఉదయాన్నే అరగంట పాటు నడవడం అలవాటు చేసుకోవాలి. డైనింగ్ టేబుల్‌పై ఉప్పు డబ్బా లేకుండా చూసుకోవాలి. రోజులో ఒకటిన్నర స్పూన్ ఉప్పు మాత్రమే తీసుకోవాలి. -నిత్యం ఐదు రకాల పండ్లు తినండం అలవాటు చేసుకోవాలి. -ఆల్కహాల్ అధిక మోతాదులో తీసుకోవద్దు. -అందుబాటులో ఉన్న మెట్లు ఎక్కండి. దగ్గర్లోని ప్రాంతాలకు సైకిల్‌పై వెళ్లేలా చూసుకోవాలి. - సిగరెట్ తాగే అలవాటును వెంటనే మానేయాలి. -కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. -పిడ్ ప్రొఫైల్, బ్లడ్ షుగర్, బి.పి పరీక్షలను తరచుగా చెక్ చేయించుకోవాలి. - శరీరం బరువును నియంత్రణలో ఉంచుకోండి. ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూసుకోండి. - ఏడాదికొకసారి కంప్లీట్ హెల్త్ చెకప్ చేయించుకోండి. -డయాబెటిస్ ఉన్నట్లయితే నియంత్రణలో ఉంచుకునేలా చూసుకోవాలి.

# ఇంటింటి ఓటరు సర్వే 55శాతం పూర్తి

విశాఖపట్నం , **(విజయభాను న్యూస్) :** జిల్లాలో ఓటరు లిస్టు వెరిఫికేషను, ఇంటింటి ఓటరు సర్వే కార్యక్రమం నిబంధనల మేరకు జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా ఇంటింటి ఓటరు సర్వే పై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి ఓటరు సర్వే కు సంబంధించి జిల్లాలో 55% పూర్తయిందని తెలిపారు. సర్వే ప్రక్రియ సజావుగా సాగుతుందని, ప్రజలు బియల్ఓ లకు సహకరిస్తున్నట్లు తెలియజేసారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి ఇంటింటి సర్వేను పూర్తి చేస్తామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో రెండు సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ఒకే డోరునెంబరులో






10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న వివరములు, నూరు సంవత్సరములు దాటిన వారి వివరములు పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. రిటర్నింగు అధికారులు, మండల అధికారులు, బూత్ లెవల్ అధికారులతో తరుచూ సమావేశాలు నిర్వహించి మాట్లాడుతూ,కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. ప్రజా ప్రతినిధులు బియల్ఎ ల జాబితా అందజేసారన్నారు. క్రాస్ వెరిఫికేషన్ చేయటానికి ప్రత్యేక అధికారులను కూడా నియమిస్తామన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్, బాస్కర్ రెడ్డి, ఇఆర్ఓలు, ఎఇఆర్ఓలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సు పున:ప్రారంభం

## రూ.2.4కోట్లతో బేబీ పూల్ సహా వివిధ పనులు మూడేళ్ల తర్వాత అందుబాట్లోకి

### - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** బీచ్ రోడ్డులోని జివిఎంసి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సును మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్‌తో కలిసి గురువారం పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ 1995 సంవత్సరంలో ప్రారంభించబడిందని, ఇటీవల కరోనా కారణంగా రెండేళ్లు పూల్ మూతబడినదని, ఈతగాళ్లతో పాటు శిక్షణార్థుల్ని దృష్టిలో పెట్టుకుని ఏడాది కాలంగా పలు మరమ్మతులతో పాటు గతానికి భిన్నంగా 15 మంది బాలలు 5 నుండి 12 సంవత్సరాల వయస్సు లోపు వారికి ఉపయోగపడేలా బేబీ పూల్‌ను కూడా సిద్ధం చేశామన్నారు. యంత్రాలు, నీటి సరఫరా, ఎలివేషన్, టైల్స్, మరుగుదొడ్లు, విద్యుత్ ఆకర్షణీయమైన ముఖద్వారం ఏర్పాటుకు సుమారు రూ.2.4కోట్లు ఖర్చయిందని, నగర వాసులు ఈ స్విమ్మింగ్ పూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దింటి ఉషశ్రీ బిపిన్ జైన్, కోడూరు అప్పల రత్నం, ఆళ్ళ లీలావతి, నెక్కల్ల లక్ష్మి, సహా చీఫ్ ఇంజినీర్ రవికృష్ణంరాజు, నీటి సరఫరా విభాగ ఎస్ఈ వేణుగోపాల్, మెకానికల్ విభాగ ఎస్ఈ కృష్ణారావు, గాజువాక ప్రాంత ఎస్ ఈ గోవిందరావు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పారా బ్యాడ్మింటన్ రాష్ట్ర పోటీలకు విశాఖ ఆతిథ్యం

## - ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఐటీ శాఖ మంత్రి అమర్నాథ్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఆగస్ట్ 15 న మురళికృష్ణ బ్యాడ్మింటన్ అకాడెమీ రైల్వే స్టేడియం లో నిర్వహించనున్న 6వ రాష్ట్ర పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ కు రాష్ట్రం నలుమూలల నుండి వస్తున్న 150 మంది క్రీడాకారులకు విశాఖ స్వాగతం పలుకుతుంది. ఈ పోటీల ఆహ్వాన పత్రికను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక ఆటను చూసి ప్రోత్సహించాలని మంత్రి అమర్ అన్నారు. కార్యక్రమం లో వీరుమామ, జీ.శ్రీరామ్ మూర్తి,సన్ రైస్ స్పోర్ట్స్ ప్రసాద్, మరియు దినేష్ ,శివలు పాల్గొన్నారు.

# గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేరీ మట్టి-మేరా దేశ్




సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక మధురువాడ లోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మేరీ మట్టి-మేరా దేశ్ నినాదంతో వనసంరక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్.కో-ఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆర్.గోపినాద్, గీతం బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎస్.కె.ఖాశీబేబి, డాక్టర్ పద్మావతి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎమ్.రాజాబాబు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరుల ఆధ్వర్యంలో వాలంటీర్లు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాధాన్యతను ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వివరిస్తూ దేశం కోసం ప్రాణాలను అర్పించి అమరులైన వారిని స్మరిస్తూ మొక్కలను నాటినట్లు తెలిపారు. మేరీ మట్టీ మేరీ దేశ్ నినాధంతో విద్యార్థులు బ్యానర్లును ప్రదర్శించారు.

# యుజిడి లైను కొరకు చింతల ఆగ్రహారంలోనే సర్వే

## - జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత వర్మ



పెందుర్తి **(విజయభాను న్యూస్) :** పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని చింతలగ్రహారం గుండా యుజిడి లైను వెంకటా పురం పంప హౌస్ తీసుకువెల్లుటకు స్థల పరిశీలన చేస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు, 95వ వార్డ్ కార్పొరేటర్ ముమ్మన దేముడుతో కలిసి పెందుర్తి పరిధిలోని చింతల అగ్రహారం రోడ్డు మార్గం గండా వెంకటాపురం పంపు హౌస్ కు మురుగు నీరు తీసుకువెల్లుటకు యుజిడి పైప్ లైన్ వేయు నిమిత్తం రోడ్డు స్థల ఒప్పందం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెందుర్తి, సుజాతనగర్, పాపిరాజుపాలెం, బిఆర్టిఎస్ రోడ్డు, చినముషిడివాడ తదితర ప్రాంతాలలోని మురుగు నీటిని పైపుల ద్వారా వెంకటాపురం పంపింగ్ హౌస్ కు అక్కడ నుండి నరవ మురుగునీటి శుద్ధి కర్మాగారానికి తీసుకెళ్లే మార్గంలో చింతల అగ్రహారం గ్రామం నుండి వెళ్ళవలసి ఉన్నందున స్థానికులతో మాట్లాడి స్థలసేకరణ పై ఒప్పందం జరిగిందన్నారు. చింతల అగ్రహారం మీదుగా ఎస్టిపి పైప్ లైన్ వెళ్లడం వలన ఆ ప్రాంతంలో ప్రజా జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా పాడైన చోట్లల్లా సీ సీ రోడ్లు, బి టి రోడ్లు పునర్నిర్మాణం చేసేందుకు అంగీకరించ డంతోపాటు ఆ ప్రాంత ప్రజలకు అవసరమైన తాగునీరు సదుపాయం అంచలంచలుగా అందిస్తామన్నారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరంలో మురికి నీటిని శుద్ధి చేసి పరిశ్రమలకు, మొక్కలకు వినియోగించడం జరుగు తుందన్నారు. చింతలగ్రహారం రోడ్డు మార్గం గుండా యుజిడి పైప్ లైన్ వేయుటకు ఆ గ్రామ ప్రజలు ముందుకు వచ్చినందుకు శాసనసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, పర్యవేక్షిక ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు దిలీప్ రాజ్, సంతోషి, ఏసీపీ, డి ఈ, ఏ ఇ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల మేరకు ఇంటింటా ఓటరు సర్వే : జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, : జిల్లాలో ఓటర్ల జాబితా పరిశీలన, ఇంటింటి ఓటరు సర్వే కార్యక్రమం నిబంధనల మేరకు జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఇంటింటి ఓటర్ సర్వే పై జిల్లా కలెక్టర్లు సంయుక్త కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ డోర్ టు డోర్ సర్వే వివరాలను తెలియజేస్తూ జిల్లాలో 5,87,151 డోర్ నెంబర్లు కలవని వాటిలో 3,11,927 హౌస్ లను బూత్ లెవెల్ అధికారులు వ్యక్తిగతంగా పరిశీలన పూర్తయినట్లు తెలిపారు. 53 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. ఒకే డోర్ నెంబర్ లో 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న వివరములు నూరు సంవత్సరములు దాటిన వారి వివరములు పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు రిటర్నింగ్ అధికారులు మండల అధికారులు బూత్ లెవెల్ అధికారులతో నిత్యము మాట్లాడుతూ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# వైవిధ్యత కలిగిన విద్యార్థులు ఏయూకి వెలకట్టలేని సంపద

## -ఏయూ సిబ్‌లో బిబిఏ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

## -ఐఐఎం సంచాలకులు ఎం.చంద్ర శేఖర్




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** వైవిధ్యత కలిగిన విభిన్న దేశాలకు చెందిన విద్యార్థులు ఆంధ్రవిశ్వ విద్యాలయానికి వెలకట్టలేని సంపదగా నిలుస్తారని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం సంచాలకులు ఆచార్య ఎం.చంద్రశేఖర్ అన్నారు. ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్(ఏయూ సిబ్) ప్రాంగణంలో బిబిఏ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ పుస్తక జ్ఞానాన్ని పొందడం పెద్ద కష్టతరమైన విషయం కాదని, సామాజిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఉత్సుకత(క్యూరియాసిటీ) విజయానికి తొలి మెట్టుగా నిలుస్తుందన్నారు. సృజనాత్మకంగా పనిచేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. సామాజిక విలువలు, వ్యవస్థలను గౌరవించడం యువత నేర్చుకోవాలన్నారు. శతాబ్దానికి చేరువవుతున్న ఏయూ ఎంతోమంది గొప్ప నాయకు లను అందించిందన్నారు. మూడు సంవత్సరాల కాలంలో ఇక్కడ నేర్చుకుని జ్ఞానం, పొందిన అనుభవాలను నిత్య జీవితంలో వినియోగించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడు తూ అంతర్జాతీ యంగా అత్యుత్తమ సామర్థ్యాలు కలిగన నాయకు లుగా ఏయూ సిబ్ విద్యార్థులు ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఏయూ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలని సూచించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఏయూ సిబ్‌ను అభివృద్ధి చేసారని అన్నారు. విద్యార్థుల వైఖరులు, నాయకత్వ లక్షణాలు వారి అభ్యున్నతికి బాటలు వేస్తాయన్నారు. అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు మాట్లాడుతూ బ్యాంకింగ్, ఇన్సురెన్స్, ట్రావెల్-టూరింజం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలలో బిబిఏ, ఎంబిఏ చేయడానికి విదేశీయులు ఆసక్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రత్యేక అతిధి విర్య పేరమిట ఎనర్జీ ఎం.డి అరుణ్ కిరన్ కార్తిక్ సుంకర మాట్లాడుతూ ఉపాధి అవకాశం కోసం ఎదురుచూడకుండా మనచుట్టూ ఉన్న అనేక సమస్యలకు పరిష్కారాలు అందించే దిశగా పనిచేయాలన్నారు. ఉపాధి అవకాశాలను సృష్టించే స్థాయికి యువత ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏయూ సిబ్ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ ఎస్.సారబంది తదితరులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్లు, ప్రతిభ పురస్కారాలను ప్రధానం చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com